


తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| మంగళవారం 08 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం

## రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**దేవరకొండ అక్టోబర్ 07 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం సోమవారం పట్టణం లోని సాయి శివ పంక్షన్ హాల్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నల్గొండ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు, అన్ని గ్రామాలకు డబల్ రోడ్డు వేయాలన్నది నా ధ్యేయం.రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండేది మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి, మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయాలి.నల్గొండ జిల్లా రైతాంగానికి సాగునీరు అందిచేందుకు 2005 లో ఎస్ఎల్బీసీ ప్రారంభించాం. నలభై కిలోమీటర్లు పూర్తయింది, 9.5 కిలోమీటర్లు మిగిలింది.2023 ఎన్నికల్లో కుర్చీ వేసుకుని కూర్చుని బాలు నాయక్ ను ఓడిస్తానన్న మనిషి పత్త లేకుండా పోయాడు. లక్షన్నర కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టిండు.. కూలింది కానీ, ఎస్.ఎల్.బీ.సి కి 2000 కోట్లు ఇవ్వలేదు.ముఖ్యమంత్రితో పట్టుబట్టి నిధులు కేటాయించుకొని, అమెరికా వెళ్లి మిషన్ రిపేర్ కి చర్యలు తీసుకున్నాం. నవంబర్, డిసెంబర్లో రెండు మిషన్ల ద్వారా పనులు మొదలుపెట్టి 30 నెలల్లో పూర్తి చేస్తాం. నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాలతో పాటు నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. కేసీఆర్ నల్గొండ జిల్లాకు జీవనాడిలాంటి ఎస్.ఎల్.బి.సి ని నిర్లక్ష్యం చేసిండు. దేవుడు ఆయనను ఫాంహౌజుకు పరిమితం చేసిండు. మాది రైతు ప్రభుత్వం.. 50 కిలోమీటర్ల సొరంగం ప్రపంచంలో ఎక్కడా లేదు. వర్షాలు మీద ఆధారపడకుండా సొరంగం ద్వారా గ్రావిటీపై నీళ్లు ఇచ్చేలా చూస్తున్నాం. మిషన్ భగీరథ కు 6 వేల కోట్లు ఖర్చు పెట్టినమని చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు, ఏ ఊర్లో నీళ్లు సరిగా వస్తున్నాయి చెప్పాలని నేను అడుతున్న. పనికిరాని పథకాలన్నీ పెట్టి ఎనిమిది లక్షలు అప్పు చేసిండు.కల్వకుర్తికి వెళ్లే జాతీయ రహదారి తమ శాఖ ద్వారా మంజూరు చేశాం. 18 వేల మంది రైతులకు రెండు లక్షల పైన రుణాలను మాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానిది. 2 లక్షలకు పెగా ఉన్న లోన్లు ఉన్న రైతులకు కూడా త్వరలో రుణమాఫీ చేస్తాం.హరీష్ రావు.. గత ప్రభుత్వ హయాంలో ఐదు విడతల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే.. అది రైతుల వడ్డీలకి కూడా సరిపోలేదన్న విషయం విడిచిపెట్టి.. సిగ్గులేకుండా 50% రైతులకు రుణమాఫీ కాలేదని రాహుల్ గాంధీ ఇంటి దగ్గర ధర్నా చేస్తా అంటున్నడు. రైతు రుణమాఫీ విషయంలో మా ప్రభుత్వ చిత్తశుద్ధిని రైతులంతా గుర్తించారు.వచ్చే వారంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే పథకాన్ని ప్రారంభించుకుంటున్నాం.నెలకు 200 కోట్ల రూపాయలు మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఖర్చు పెడుతున్నాం. 500 రూపాయలకే ఎల్పీజీ ఇస్తున్నాం. 10 నెలల్లో 60,000 ఉద్యోగాలు భర్తీ చేసి.. అపాయింట్ మెంట్ ఆర్డర్లు కూడా ఇచ్చాం. మాల్ వద్ద స్కిల్ యూనివర్సిటీ కడుతున్నాం. ఇక్కడి యువతకు స్కిల్ ట్రైనింగ్ ఇచ్చి మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ కు పట్టం కట్టాలి. ఇల్లు కట్టించే సోయలేదు కానీ గత ప్రభుత్వం అవాకుల చవకులకు పేతున్నది.ఐదువేల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. 8 నెలల్లో ఈ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేసి అన్ని వర్గాల వారికి అందుబాటులోకి తెస్తాం. కులమత బేధం లేకుండా అందరికి సమానవిద్యను అందిస్తాం. దసరా ముందు రోజు 19 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి భూమి పూజ చేయ-ంబోతున్నాం. కానీ కేసిఆర్ తెలంగాణ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిండు.మూడుసార్లు అసెంబ్లీ పెట్టిన కెసిఆర్ ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రతిరోజు హాజరైన సంగతి మర్చిపోరాదు.మూసి వల్ల ఊపిరితిత్తులు పాడై రకరకాల జబ్బులు వస్తున్నాయని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. మనమంతా మూసీ బాధితులం. మన జీవితాలు బాగుచేసేందుకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మూసిని ప్రక్షాళన చేయడానికి పూనుకుంటే ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయి. మూసి ప్రక్షాళనికి ఇంకా అంచనాలే రూపొందించలేదు.. అప్పుడే లక్ష కోట్లు, లక్షన్నర కోట్లని ఆరోపణలు చేస్తున్నారు. మూసీ కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నరు, రోగాలు రాకుండా బాగుండాలని మూసీలో ఇల్లు కోల్పోయిన వారందరికీ ఇందిర ఇండ్లు కట్టియాలని ప్రభుత్వం ప్రణాళిక చేస్తుంటే ప్రతిపక్షం అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నది. అంటే నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రజలు ఆరోగ్యంగా బ్రతకొద్దా..? ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మిస్తాం. నల్గొండ జిల్లాలో రోడ్ల నిర్మాణాం, అభివృద్ధికి 516 కోట్లు కేటాయించాం. కేటీఆర్ నిధులన్నీ నల్గొండకే తీసుకెళ్లారని ఆరోపణ చేయడం దారుణం. ఈ కార్యక్రమం లో దేవరకొండ, నాగార్జున సాగర్శాసనసభ్యులు, బాలునాయక్, జైవిర్ రెడ్డీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ శశాంక





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, అక్టోబర్ 7 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (57) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖలో తొలగించిన 1179 మంది ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని వినతి



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టేయాలని ఆలోచనతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టినారు అందులో భాగంగానే ఔట్సోర్సింగ్ పద్ధతిలో 1700 మంది ఉద్యోగులను తీసుకోవడం జరిగింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 54 మంది నాన్ టెక్నికల్ ఉద్యోగులను మిషన్ కాకతీయలోకి పంపినారు మిగతా ఉన్న 1179 మందిని నిర్దాక్షిణ్యంగా విధుల నుండి తొలగించినారు అప్పటినుండి మేము మా కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి.ప్రభుత్వం మళ్లీ గృహ నిర్మాణ సంస్థను నెలకొల్పి ఇందిరమ్మ ఇండ్లను గూడులేని నిరుపేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి తెరపైకి తెచ్చారు ఇట్టి పథకంలో తొలగించిన 1179 మంది ఉద్యోగులను భాగస్వాములను చేసి రోడ్డున పడ్డ మా కుటుంబాలను ఆదుకోవాలని కోదండరాంకు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందిస్తూ తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మీ ఉద్యోగాలు మీకు ఇప్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అశోక్ ప్రభాకర్, యాకూబ్, సరిత,రాధాకృష్ణ, సురేష్, పాషా తదితరులు పాల్గొన్నారు

# గ్రామం లో బెల్ట్ షాపులు, గంజాయి నిర్మూలించుట కమిటీ సమావేశం



**చండూర్ అక్టోబర్ 7 (శాసనసభ న్యూస్) :** మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ఆదేశానుసారం. ఈ రోజు తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారము ఆధ్వర్యంలో గ్రామాభిద్ది కమిటి నియమించడం జరిగింది. కమిటీలో అన్ని వయసుల వారిని అందులో అయిదుగురు మహిళలతో కలిసి మొత్తం పదిహేను మందితో కమిటీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులు,గంజాయి, ఇతర మత్తు పదార్ధములు వాడకుండా అమ్మకుండా కమిటి సభ్యులు గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ గ్రామాభివృద్ధికి తగు సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, పోలూ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ లు భూతరాజ్ ఆంజనేయులు,సాపిడి రాములు, జక్కలి శ్రీను,మాజీ ఎమ్.పి.టి.సి. ఇరిగి రాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు సైదులు, కాంగ్రెస్ నేతలు జాన్ రెడ్డి,మాధవరెడ్డి, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# అమెరికా వర్జీనియా నగరంలో ఘనంగా దసరా, బతుకమ్మ, వేడుకలు




**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** వాషింగ్టన్ డీసీ పరిధి వర్జీనియాలోని అష్బర్న్ ఇండిపెండెన్స్ హై స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్ కు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి మంత్రి జూపల్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 7 వేలకు పైగా మంది ప్రవాసీయులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళలు,చిన్నారులు పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..అంటూ ఆడపడుచులు సామూహికంగా పాడుతూ, చప్పట్లు కొడుతూ ..కదులుతుంటే ఆడిటోరియం అంతటా సందడి నెలకొంది. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పోతురాజులు, హైదరాబాదీ బ్యాండ్ చేసిన సందడితో దద్దరిల్లింది.మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతితో పాటు తెలంగాణ సంస్కృతిని ప్రపంచం నలుమూలల ప్రతిబింబించేలా పండుగలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉ ందన్నారు. తమ సంస్కృతి, సాంప్రదాయాలు మరువకూడదని, భావితరాలకు వారసత్వంగా అందించాలన్నారు. తన బాల్య జ్ఞాపకాలను మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్ఆర్ఐలు అందించిన సహాకారం మరువలేనిదని తెలిపారు. అనంతరం యూఎస్ గవర్నమెంట్ హౌస్ ఆఫ్ డెలిగేట్స్ అందరూ కలిసి గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ వాషింగ్టన్ డీసీ ఛాప్టర్ కు ప్రోక్లమేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్జీనియా డెలిగేట్ శ్రీనివాసన్ కన్నన్, అటార్నీ జనరల్ జేసన్ ఎస్. మియారెస్, లౌడన్ కౌంటీ సూపర్వైజర్ లౌరా సావినో, లౌడన్ కౌంటీ స్కూల్ బోర్డు డాక్టర్ సుమేరా రషీద్, డెమొక్రాట్ పార్టీ నేత శ్రీధర్ నాగిరెడ్డి, జీటీఏ వాషింగ్టన్ డీసీ చాప్టర్ ప్రెసిడెంట్ మునుకుంట్ల తిరుమల్ రెడ్డి , చైర్మన్ కళావల విశ్వేశ్వర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పదూరు శ్రీవన్ రెడ్డి , నేషనల్ ట్రెజరర్ ముద్దసాని సుధీర్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ నంది సమరేంద్ర, దేశినేని సంపత్, జీటీఏ వనిత టీమ్ తెలకుంట్ల జయశ్రీ , ప్రత్యూష నారపరాజు, సేరిపల్లి రేఖ తదిరులు పాల్గొన్నారు.

# ఆరెకంటి శ్రీనివాస్ మృతి

- మాదిగ జాతికి తీరనిలోటు
- ఎమ్మార్పీఎస్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు
- ముదిగొండ వెంకటేశ్వర్లు



**చండూర్ అక్టోబర్ 7 (శాసనసభ న్యూస్) :** ఎమ్మార్పీఎస్ ఉద్యమ తొలి తరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆరెకంటి శ్రీనివాస్ మాదిగ సోమవారం తెల్లవారుజామున నల్గొండ జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయన పార్థివ దేహానికి ఎమ్మార్పీఎస్ ( మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ) ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యమ ప్రస్థానం 1994లో మొదలైన దండోరా ఉద్యమ మొదటి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన ఆరెకంటి శ్రీనివాస్ మాదిగ గారి మృతి యావత్ మాదిగ జాతికి తీరనిలోటని శ్రీను మాదిగ లాంటి నాయకుడు వల్లే ఉద్యమం జిల్లా కేంద్రంలో బలపడిందని వర్గీకరణ సాధించేవరకు నిర్విరామంగా పనిచేసిన ఎందరో అమరవీ-రుల త్యాగ ఫలితం వల్లనే ఎస్సీ వర్గీకరణ విషయం పట్ల సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పును ప్రకటించడం తొలితరం నాయకులైన వారి ఉద్యమ బలోపేతం వల్లనే సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తొలి తరం సీనియర్ నాయకుడు పాల క్రిష్ణ , ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నక్షబాట శివాలయం భూములను కాపాడాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

## - విన్నవించిన చామలపల్లి గ్రామస్తులు

**చండూర్, అక్టోబర్ 7 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 249లో గల నక్షబాట మరియు పురాతన శివాలయం కు సంబందించిన భూములను గ్రామానికి చెందిన కట్టేకోల రామేశ్వరరావు అనే వ్యక్తి ఆక్రమించి నక్షబాటకు అడ్డంగా గోడ నిర్మాణం చేసి గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. గతంలో 2016లో ఇలాగే నక్ష బాటకు అడ్డంగా గోడ నిర్మిస్తే అప్పట్లో గ్రామస్తులు అందరు కలిసి దానిని కూల్చి



వేశారు. దానిపై 16 మంది పై కేసులు వేశాడు.మళ్ళీ ఇప్పుడు తిరిగి నక్ష బాటకు అడ్డంగా గోడ నిర్మాణం చేస్తున్నాడు. అంతేకాకుండా పురాతన కాలం నుండి వున్న శివాలయం కు సంబందించిన భూములను ఆక్రమించి అమ్ముకోవాలని చూస్తున్నాడని ఆయన బారి నుండి నక్ష బాటను శివాలయం భూములను కాపాడాలని చామలపల్లి గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి గ్రామస్తులు కలిసి విన్నవించారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**చండూర్, అక్టోబర్ 7 శాసనసభ న్యూస్ :** సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సుక్క మణెమ్మ భర్త మల్లయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆ కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో పది రోజులు అవుతున్న సందర్భంగా 10వ దినం రోజు ధర్మ సమాజ్ పార్టీ తరపున 50 కిలోగ్రామ్ ల బియ్యం, 6300/- రూపాయలు కూతు-రు సుక్క రేణుక కొడుకు పరుశురాం లకు అందించడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు ఏర్పుల నరేష్ మహారాజ్, కొంగరి వెంకటేశ్వర్లు, బరిగల గణేష్ మహారాజ్, సుక్క రాజ్ మహారాజ్, కొంగరి గణేష్, సుక్క సుధాకర్, ఏర్పుల నరసింహ, కొంగరి కిషోర్, కుర్రి కొండల్, కొంగరి సృజన్, ఏర్పుల మహేష్, సుక్క సురేష్ అలాగే జిల్లా కమిటీ నాయకులు ఏర్పుల గాలయ్య, కొంగరి లింగస్వామి, సుక్క స్వామి, ధర్మ స్టూడెంట్ యూనియన్ జిల్లా నాయకులు పిట్ట నవీన్, నక్క ఉదయ్ కిరణ్ పాల్గొనడం జరిగింది.

# శ్రీశైల సొరంగ మార్గాన్ని పూర్తిచేసి మునుగోడు దేవరకొండ నియోజకవర్గం చేస్తాం

## - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి







**చింతపల్లి, అక్టోబర్ 7 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సేవ చేసే అవకాశం వ్యవసాయ మార్కెట్ కమిటీకి లభించిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మాల్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ ,డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. సీసీఐ ద్వారా సాధ్యమైనంత త్వరగా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం ఈ నెల 9న 11,000 మంది టీచర్ పోస్టులు పొందిన వారికి నియామక పత్రాలు అందించనున్నదని, పది నెలల్లో 60000 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు .మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు , 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని ,రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. మునుగోడు ,దేవరకద్రలో 2కోట్ల 50 లక్షల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టలను నిర్మించనున్నామని తెలిపారు. అన్ని గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని, డిండి ఎస్ఎల్బీ సి ని పూర్తి చేసి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ డిండి ,ఎస్ఎల్ బీసీ ద్వారా దేవరకొండ , మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని కోరారు. మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అలివేలు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, యాదగిరిరావు తదితరులు మాట్లాడారు.మార్కెటింగ్ సెక్రటరీ నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, కొండూరు పవన్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్, మాజీ జెడ్పిటిసి మంజుల భాస్కర్, ఎరుకల వెంకటయ్య గౌడ్, వైస్ ఎంపీపీ యాచారం యాది గౌడ్, మాజీ సర్పంచులు దాసరి శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, గుండ్లపల్లి నరసింహ్మారెడ్డి,మునుకుంట్ల శేఖర్ గౌడ్, శక్రు నాయక్, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, నూతన డైరెక్టర్లు పలుగ్రామాల మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలో సీట్ సాదించిన నెర్మట గ్రామ యువకుడు



**చండూర్ అక్టోబర్7 (శాసనసభ న్యూస్) :** చండూరు మండలంలోని నెర్మట గ్రామానికి చెందిన నాగిళ్ళ యశ్వంత్ సాయి సోమవారం ఉదయం రిలీజ్ చేసిన నీట్ ఫలితాలలో హల్ టికెట్ నెంబర్ 4208020695 ర్యాంక్ 307743 కరీంనగర్ లోని ప్రతిమ కాలేజీ ఆప్ సైన్స్ లో సీట్ సాధించాడు.సాధారణ నిరుపేద పరిస్థితుల్లో అనేక సవాళ్లు దాటుకొని నాగిళ్ళ యశ్వంత్ సాయి అత్యంత ప్రతిష్టాత్మక పాతిమా కళాశాలలో సీటు సాధించి తోటి విద్యార్థులకి ఒక స్ఫూర్తిగా నిలిచారు. ప్రజ్ఞాపాటవాలు ఎవరి సొత్తు కాదని, కృషితో ఏలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చనే విషయాన్ని యశ్వంత్ సాయి నిరూపించాడని,యశ్వంత్ సాయి లాంటి మన బిడ్డ ఒక అద్భుతమైన టాలెంట్ ఉన్న వారికి తల్లితండ్రులకు తనకు అత్యంత సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తుందని వారి తల్లిదండ్రులు అన్నారు. వైద్య రంగం లొ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యాభ్యాసం మొదటి రొండు సంవత్సరాలు గాంధీజీ ఇంగ్లీష్ మీడియం చండూరు.మూడు నుండి ఎనిమిది వరకు గీతా విద్యాలయం చండూరు.తొమ్మిది మరియు పది మోడల్ స్కూల్ మర్రిగూడ. ఇంటర్ గురుకుల పాఠశాల తుంగతుర్తి లో విద్యాభ్యాసం చేశారు. ఎంబీబీఎస్ సీట్ సాదించినందుకు గాను నెర్మట గ్రామంలోని పలువురు బాణాల నర్సింహారెడ్డి, బుర్కల శ్రీనివాస్, జెర్రిపోతుల దనంజయ్య, నారపాక అంజనేలు, నారపాక నవీన్,పలువురు అభినందించారు.



**ఆదిభట్ల, అక్టోబర్ 7 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, మార్కెట్ పాలకవర్గం, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ వర్సిటీ రెండో విడత కౌన్సిలింగ్ సీట్ల ప్రకటన

**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మొదటి విడత కౌన్సిలింగ్‌తో పోలిస్తే.. ఎంబీబీఎస్ రెండో విడత కౌన్సిలింగ్‌లో ఎక్కువ మంది విద్యార్థులకు సీట్లు లభించాయి. కన్వీనర్ కోటాలో అధిక ర్యాంకులు వచ్చినా, సీట్లు దక్కుతున్నట్లు కాళోజీ వర్సిటీ అధికారులు సోమవారం తెలిపారు.ఈసారి బీసీ-ఏ కేటగిరీలో గరిష్టంగా 3.35 లక్షల నీట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో కన్వీనర్ కోటా కింద సీటు లభించింది. ఇంత పెద్ద ర్యాంకుకు సీటు రావడం రాష్ట్ర చరిత్రలో మొదటిసారి అని కాళోజీ వర్గాలు వెల్లడించాయి. ఆ తరువాల ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి మరో ప్రైవేట్ కాలేజీలోని కన్వీనర్ కోటా సీటు లభించింది. ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి సీటు లభించింది. బీసీ-బీలో 2.27 లక్షలు, బీసీ-సీలో 3.14 లక్షలు, బీసీ-డీలో 2.13 లక్షలు, బీసీ-ఈలో 2.24 లక్షల గరిష్ట ర్యాంకులు సాధించిన వారికి సీట్లు లభించాయి. ఇక ఓపెన్ కేటగిరీలో 1.94 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి సీటు లభించింది. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో గరిష్టంగా 1.74 లక్షల ర్యాంకు సాధించిన విద్యార్థికి సీటు రావడం గమనార్హం. ఇక ఉస్మానియాలో రెండో విడతలో ఎస్టీ కేటగిరీలో 1.15 లక్షల ర్యాంకుకు సీటు వచ్చింది.రాష్ట్రంలో 60 ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఉన్న 5,653 కన్వీనర్ సీట్లను రెండు విడతల కౌన్సిలింగ్‌ల్లో విద్యార్థులకు కేటాయిస్తూ కాళోజీ వర్సిటీ జాబితా విడుదల చేసింది. మొదటి విడతలో 4,282 మందికి కన్వీనర్ కోటా సీట్లు కేటాయించారు. అందులో చేరగా



మిగిలిన సీట్లకు, అలాగే మొదటి విడత కౌన్సిలింగ్‌లో కేటాయించని దివ్యాంగులు తదితర సీట్లను రెండో విడత కౌన్సిలింగ్‌లో కేటాయించారు. ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్లన్నీ తెలంగాణ విద్యార్థులకే కేటాయిస్తుండటం, అలాగే, ఈ ఏడాది కొత్తగా 8 మెడికల్ కాలేజీలు అదనంగా రావడం.. అందులో 400 ఎంబీబీఎస్ సీట్లు పెరగడంతో విద్యార్థులకు అవకాశాలు మరింత పెరిగాయి. దీంతో అధిక ర్యాంకు సాధించిన విద్యార్థులు ఎంబీబీఎస్‌లో సీట్లు దక్కించుకున్నారు. ప్రభుత్వంలోని అన్ని సీట్లను, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని 50 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని సీట్లల్లో 15 శాతం అఖిల భారత కోటా కింద భర్తీ చేస్తారు. వాటిల్లో రెండు విడతల కౌన్సిలింగ్ తర్వాత సీట్లు మిగిలితే తిరిగి వాటిని మన రాష్ట్రానికే కేటాయిస్తారు.

# సీఎం రేవంత్ రెడ్డితో ఏపీ హోం మినిస్టర్ భేటీ.. ఎక్స్‌లో ఫోటోలు వైరల్



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలతో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా నిర్వహించిన సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి హాజరైన విషయం తెలిసిందే.ఈ సమావేశంలో ఓ ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏపీ హెూమ్ మినిష్టర్ అనిత వంగలపూడి భేటీ అయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సోమవారం ఆమె ఫోటోలు పంచుకున్నారు. ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి."ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో నిర్వహించిన సదస్సుకు ఏపీ ప్రభుత్వం తరపున హెూం మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. అనంతరం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో ఎల్‌డబ్ల్యూఈ సదస్సు సందర్భంగా కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆయా రాష్ట్రాల హెూం మంత్రులతో ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత కలిశారు' అని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు.

# పండుగ పూట పంచాయతీ సిబ్బంది పస్తులు ఉండాలా?

## తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలి..






### - మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి.
### - సీఐటీయూ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 7 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలనీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు శ్రామిక మహిళ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీలో 52,000 మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా, వీధి దీపాలు, డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లె ప్రగతి ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తరితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటూ వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారని చెప్పారు. వారు సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న నేటికీ పనికి భద్రత, శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఇచ్చే అతి తక్కువ వేతనాలు నెలలు తరబడి చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులపాలై అనేక ఇబ్బందులకు గురవుతున్నారనీ చెప్పారు. మన రాష్ట్రంలో ముఖ్యమైన దసరా పండుగ పూట కూడా పంచాయతీ కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ పేరుతో కేటగిరీలన్నింటిని రద్దు చేయడంతో అన్ని రకాల పనులు కార్మికులతో చేయించడం వల్ల నైపుణ్యం లేక పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణించారని అన్నారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. ఈ ప్రకటనను గ్రామపంచాయతీ కార్మికులు నమ్మి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించారు అని చెప్పారు. ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో పది నెలలు గడుస్తున్నా మల్టీపర్పస్ విధానాన్ని రద్దు, పిఆర్సి లో పంచాయతీ కార్మికుల గుర్తింపు కనీస వేతనాలు అమలు చేయడం లేదని విమర్శించారు. విలేజ్ వాటర్ అసిస్టెంట్లను నియమిస్తున్నారని వారికి ఇప్పటికే శిక్షణ కూడా ఇస్తున్నారని చెప్పారు. కానీ విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమించే విధానంలో అనుభవం, సీనియార్టీని దృష్టిలో పెట్టుకొని నియమించాలని డిమాండ్ చేశారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించి ఇతర ప్రభుత్వ శాఖల్లో చెల్లిస్తున్న వేతనాలను అమలు చేయాలని కోరుతున్నాం అని అన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించకపోతే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయని యెడల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వం-ర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని , మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, పెంటయ్య, బుట్టి బలరాజ్, జి పి యూనియన్ నాయకులు జగన్,కృష్ణ, బి జంగయ్య, రవనీల,ఆశీర్వాదం, సాలమ్మ, అండాలు, లలిత, గాలయ్య, బి శంకరయ్య, సురేష్,సునీత,యాదయ్య,జంగయ్య, పాండు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు జరిపించాలి

## - కాసాల వెంకట్ రెడ్డి.



**చండూర్ అక్టోబర్ 7(శాసనసభ న్యూస్) :** చండూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులకు నిర్ణీత గడువు లోపు పరిష్కారం చూపాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి కోరారు. దరఖాస్తుల పరిష్కారానికి కాలయాపన జరుగుతున్న దృష్ట్యా, శాఖ పరమైన చర్యలు తీసుకొని ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు జరిపించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రామిరెడ్డికి ఈ మేరకు సోమవారం అందించిన లేఖలో కాసాల పేర్కొన్నారు.

# డీజేల వినియోగం పై నిషేధం

## - సబ్ ఇన్ స్పెక్టర్ సి.ఎచ్.వెంకటేశ్వర్లు



**చండూర్ అక్టోబర్ 7 (శాసనసభ న్యూస్) :** నల్గొండ జిల్లాలో ఈ నెల 14 వరకు కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాలలో ఉపయోగించే డిజేలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎడిటింగ్ సిస్టమ్ ల వినియోగం పై నిషేధం విధిస్తూన్నట్లు మునుగోడు సబ్ ఇన్ స్పెక్టర్ సి.ఎచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం శాసన సభ ప్రతి నిధి తో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా.. నిషేధించడం జరిగిందన్నారు. అలాగే ఎలాంటి పరిస్థితుల్లోనూ అధిక శబ్దం కలిగించే డిజేలను వినియోగించ రాదన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు.

# మాల్ మార్కెట్ డైరెక్టర్ రమావత్ రమేష్ కు సన్మానం

### - సన్మానించిన పలువురు కాంగ్రెస్ నాయకులు



**నాంపల్లి, అక్టోబర్ 7 శాసనసభ న్యూస్ :** వాల్ మార్కెట్ డైరెక్టర్ రమావత్ రమేష్ ను నాంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాంపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా ముదిగొండ సైదయ్య రేఖ, తండా గ్రామ మాజీ సర్పంచ్ రమావత్ సురేందర్ దేవత్ పల్లి కాంగ్రెస్ నాయకులు ముదిగొండ మల్లేష్ దూదిమెట్ల యాదగిరి, కుందారపు వెంకటయ్య, రామవత్ భాస్కర్ వివిధ ముఖ్య నాయకులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్ అబద్ధాల పుట్ట..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల మీద అబద్ధాలు ఆడుతోందని, ఆ పార్టీ అంటేనే అబద్ధాల పుట్ట అని, అంకెల గారడీలతో ప్రజలను నిట్టనిలువునా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి రాగానే.. రైతుల రుణాలను ఒకేసారి మాఫీ చేయడమే తమ మొదటి లక్ష్యమని వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా కాంగ్రెస్ చెప్పిందని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన 224 రోజుల తర్వాత కూడా రైతుల రుణాలు సగం మాత్రమే మాఫీ అయ్యాయని తెలిపారు. రూ. 2లక్షల్లోపు రుణాలు ఉన్నవారు ఎందరు.. రుణమాఫీ చేసిన వారెందరు? ఆ లెక్కలన్నీ తెలంగాణ ప్రజలకు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చెప్పిన దాంట్లో మూడో వంతు రైతులకు కూడా రుణమాఫీ చేయలేదనేది వాస్తవమని అన్నారు. తెలంగాణ రైతుల్లో ఆ అయోమయం తొలగిపోవాలంటే లెక్కలు అందరి ముందు పెట్టాలని డిమాండ్ చేశారు.


శాసనసభ
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన తెలంగాణ శాసనసభ
తెలుగు దిన పత్రికలో ఈ ప్రాంతాల్లో వార్తలు
సేకరించడానికి విలేకరులు కావలెను.
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

నల్గొండ జిల్లాలో ఖాళీగా ఉన్న డేట్ లైన్లు

నల్గొండ జిల్లా: చందంపేట, డిండి, పి.ఏ.పల్లి, నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చండూర్, మునుగోడు, హాలియా, పెదవూర, నిడుమనూరు, నల్గొండ, కనగల్, మిర్యాలగూడ, త్రిపురారం, కట్టంగూర్, తిప్పర్తి, నకిరేకల్ తదితర ప్రాంతలలో పనిచేయుటకు ఆసక్తిగల వారు క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించండి.

తెలంగాణ శాసనసభ దినపత్రిక నెట్‌వర్క్ ఇంచార్జ్ వెంకటేశ్
సెల్: 9949360937,9100900931